

శాటిలైట్ డిజిటల్ తరగతులు ప్రారంభిస్తున్న రమణారావు, శేఖర్‌రావు

'వాల్మీకి, నందిని'లో డిజిటల్ తరగతుల ప్రారంభం

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 20 : జిల్లా కేంద్రంలోని వాల్మీకి, నందిని హైస్కూల్‌లో వరల్డ్ డిజిటల్ సంస్థ సౌజన్యంతో శాటిలైట్ డిజిటల్ తరగతులను శనివారం విద్యాసంస్థల చైర్మన్ యాదగిరి శేఖర్ రావు, ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మారుతున్న కాలానుగుణంగా విద్యార్థులకు డిజిటల్ బోధన అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. తొలిసారిగా బడ్జెట్ పాఠశాలల్లో ఈ టెక్నాలజీని అమలు చేస్తున్నామని, ప్రయోగాత్మకంగా ఆదరణ లభిస్తుందని ఆకాంక్షించారు. బెస్ట్ అవెలేబుల్ స్కూల్ పిల్లలకు సైతం ఈ డిజిటల్ బోధన అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శాటిలైట్ డిజిటల్ స్టూడెంట్ సంస్థ ఫౌండర్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు గురుకుల విద్యార్థిని

గన్నేరువరం, ఏప్రిల్ 20: మండలంలోని గుండ్లపల్లిలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల విద్యార్థిని టీ కారుణ్య జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ టీ మహాలక్ష్మి శనివారం తెలిపారు. తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మహబూబ్ నగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొన్న కారుణ్య, అత్యుత్తమ ప్రతిభ చూపి అండర్ 12 విభాగంలో జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు వెల్లడించారు. ఈ నెల21 నుంచి 24 వరకు మహారాష్ట్రలోని దాదర్‌లో జరిగే 17వ జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కారుణ్యను హ్యాండ్ బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీను, ముదిరాజ్ హ్యాండ్ బాల్ కమిటీ సభ్యుడు హన్మాండ్ల భాస్కర్, ఆర్‌సీవో గౌతమ్ రెడ్డి, ప్రిన్సిపాల్ మహాలక్ష్మి, పీఈటీ జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థిని కారుణ్యను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ మహాలక్ష్మి

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచుట ఏమనగా నాక్షయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు బోయిని శ్రీనివాస్ S/o. రంగయ్య, H.No. 4-65/2/1/9, హన్మాన్‌నగర్, తీగలగుట్టపల్లి, కరీంనగర్ గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయంలో RCC Building with H.No. 4-65/2/1/9, దీని యొక్క విస్తీర్ణం 174.00 Sq.yards, హన్మాన్‌నగర్, తీగలగుట్టపల్లి, కరీంనగర్ జిల్లా నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పై ఆస్థికి సంబంధించి ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తి పై ఎవరికైనా ఏలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ వ్యాజములు ఉన్నచో ఈప్రకటన వెలువడిన (7) దినములలోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 20-04-2024 స్థలము: సిరిసిల్ల

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్, ఇ.నెం.3-7-852/1.వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

HOUSE FOR SALE

★కరీంనగర్ రేకుర్తి హైవే అతి సమీపంలో గల ఇండిపెండెంట్ హౌజ్ అమ్మబడును. వివరాలకు సంప్రదించండి సెల్ నెంబరు: 9440322254.

NTK-00000

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899

NT-311829

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అభివృద్ధే మా ఎజెండా

హుజూరాబాద్‌లో నిర్వహించిన మార్నింగ్ వాక్‌లో మాట్లాడుతున్న బోయినపల్లి వినోద్‌కుమార్

- జమ్మికుంట, హుజూరాబాద్‌లను ట్విన్ సిటీలుగా మారుస్తా
- బీఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్
- హుజూరాబాద్ పట్టణంలో మార్నింగ్‌వాక్

హుజూరాబాద్, ఏప్రిల్ 20: ఎంపీగా ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టానని, అప్పుడైనా, ఇప్పుడైనా అభివృద్ధే తమ ఎజెండా అని బీఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఉదయం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావుతో కలిసి హుజూరాబాద్ పట్టణంలో వాకర్స్‌తో మార్నింగ్‌వాక్‌లో, ఇందిరానగర్‌లోని ప్రజలతో వినోద్‌కుమార్ ముచ్చటించారు. ఎంపీగా అవకాశం ఇస్తే గతంలో కంటే కరీంనగర్‌ను మరింత అభివృద్ధి చేస్తానని, పార్లమెంట్‌లో తెలంగాణ ఆత్మగౌరవ బావుట ఎగుర వేస్తానని స్పష్టం చేశారు. కాజీపేట, హసన్‌పర్తి, హుజూరాబాద్ మీదుగా కరీంనగర్‌కు రైల్వే మార్గం ఏర్పాటు చేయమని అప్పుడే కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చానని తెలిపారు. దానిమీద కేంద్ర ప్రభుత్వం ఆనాడు సుముఖంగా లేకపోవడంతో ఆగిపోయిందని, ఇప్పుడు ఆ రైలు మార్గం పూర్తికి కృషి చేస్తానని చెప్పారు. హుజూరాబాద్, జమ్మికుంట పట్టణాలను ట్విన్ సిటీస్‌గా మారుస్తానని పేర్కొన్నారు. కేంద్రం నుంచి నియోజకవర్గానికి రావాల్సిన నిధులను తప్పక తీసుకువస్తానని, హుజూరాబాద్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో కలిసి పని చేస్తామన్నారు. రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని పేర్కొన్నారు.

వినోద్‌కుమార్‌తోనే అభివృద్ధి: ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

తెలంగాణ ఉద్యమ సమయంలో వినోద్‌కుమార్ తెలంగాణ ఏర్పాటు కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చారు. ఎంపీగా ఉన్నప్పుడు ఉప్పల్ బ్రిడ్జి, బిజిగిరి షరీఫ్ బ్రిడ్జి నిర్మాణంతోపాటు ఎన్నో అభివృద్ధి పనులు చేశారని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. హుజూరాబాద్ అభివృద్ధిలో భాగంగా పట్టణంలోని గ్రౌండ్‌ను మినీ స్టేడియంగా మార్చేందుకు రూ.పది కోట్లు మంజూరు చేశారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారంలో ఉన్నప్పుడు చేపట్టిన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆపే ప్రయత్నం చేస్తే మరో ఉద్యమం మొదలుపెట్టక తప్పదని ఎమ్మెల్యే హెచ్చరించారు. బండి సంజయ్ ఎంపీగా ఉండి ఐదు సంవత్సరాల కాలంలో కనీసం ఒక్కసారి కూడా హుజూరాబాద్ నియోజకవర్గానికి రాలేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధిలో పురోగమనం వైపు అడుగులు వేస్తే కాంగ్రెస్ పాలనలో తిరోగమనం వైపు పోతున్నదని పేర్కొన్నారు. కరీంనగర్ పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వినోద్‌కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర రావు, బీఆర్ఎస్ హుజూరాబాద్ పట్టణాధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ పర్వాటులో మీ కృషి గొప్పది

హుజూరాబాద్‌టౌన్, ఏప్రిల్ 20: పార్లమెంట్ వద్ద రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం బోయినపల్లి వినోద్‌కుమార్ ఎంపీగా ఉన్న సమయంలో చేసిన కృషి గొప్పదని కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు సొల్లు బాబు కితాబిచ్చారు. శనివారం హుజూరాబాద్ బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయిన పల్లి వినోద్‌కుమార్ ప్రచారం నిర్వహిస్తున్న సందర్భంగా సొల్లు బాబు ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వినోద్‌కుమార్‌కు పరిచయం చేయగా, బాబు ఈ విధంగా స్పందించారు. 'అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం మీరు రాసిన రచనలు చదివా, మీరు అంబేద్కర్ విగ్రహం కోసం ఎంతో కృషి చేసిన మాట వాస్తవం. ఇది పార్టీలకు అతీతంగా అంబేద్కర్ వాదులు గుర్తిస్తారు. పార్టీలకతీతంగా ఈ విషయంలో మిమ్మల్ని మెచ్చుకోక తప్పదు సార్'.. అనడంతో అక్కడ ఉన్న బీఆర్ఎస్ నాయకులు మరీ వెంటనే కండువా కప్పుకో అనడంతో నవ్వులు విరిశాయి.

ప్రశంసలు కురిపిస్తున్న బాబుకు కృతజ్ఞతా పూర్వకంగా అభివాదం చేస్తున్న వినోద్‌కుమార్

వినోద్‌కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

వీణవంక, ఏప్రిల్ 20: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోడలు డాక్టర్ హర్షిణి శనివారం బేతిగల్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. శనివారం ఉదయమే గ్రామంలో గడపగడపకూ తిరుతుగూ బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు, ఎంపీగా వినోద్‌కుమార్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోరె సారయ్య, నాయకులు గొట్టుముక్కల రవీందర్‌రావు, శ్రీనివాస్‌రావు, తిరుపతిరావు, ప్రశాంత్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

బేతిగల్‌లో వృద్ధుడిని కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న డా.హర్షిణి, నాయకులు

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

- లక్ష్మీపూర్ గ్రామస్తులతో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్

మానకొండూర్ రూరల్, ఏప్రిల్ 20: కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తామని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ పేర్కొన్నారు. లక్ష్మీపూర్ గ్రామంలోని మాజీ జడ్పీటీసీ ఎడ్ల సుగుణాకర్ నివాసంలో శనివారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు ఆధ్వర్యంలో గ్రామస్తులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్, మాజీ సర్పంచులు శ్రీధర్ రెడ్డి, పృథ్వీరాజ్, నాయకులు రవీందర్ రావు, కుమార్, నూతి శ్రీనివాస్, అడప శ్రీనివాస్, కడారి రమేశ్, శాతరాజు యాదగిరి, రెడ్డి సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

తిమ్మాపూర్ రూరల్, ఏప్రిల్ 20 : రేణిగుంటలో పరిపూర్ణ ఆయుర్వేద దవాఖాన ఆధ్వర్యంలో శనివారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 100 మంది ఉపాధి హామీ కూలీలు, హమాలీలకు వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా ఆయుర్వేద మందులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ హేమలత, మేనేజర్ మమత, థెరపిస్టులు లతామాధవి, భరత్, మౌనిక, నాయకులు బోయిన రాములు, బోయిని సంపత్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో టీపకు తీవ్రగాయాలు

చిగురుమామిడి, ఏప్రిల్ 20: మండలంలో ఉపాధి హామీ పథకంలో టెక్నికల్ అసిస్టెంట్ (టీఏ)గా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్ బొమ్మనపల్లి గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలయ్యారు. చికిత్స కోసం కరీంనగర్‌లోని ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించగా, కుడికాలి వేళ్లు రెండు చిట్లి పోవడంతో ఆపరేషన్ చేయాలని వైద్యులు తెలిపారు. శనివారం విధి నిర్వహణలో భాగంగా సైదాపూర్ మండలం సర్వాయి పేట నుంచి చిగురుమామిడికి వస్తుండగా ఆయన ప్రమాదానికి గురయ్యారు.

గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా శంకర్ గౌడ్

కరీంనగర్ రూరల్, ఏప్రిల్ 20: సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా కరీంనగర్ రూరల్ మండలం ఇరుకుల్ల గ్రామానికి చెందిన ముత్యం శంకర్ గౌడ్ ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షుడిగా పంజాల రామ్ శంకర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వీణవంక మండలానికి చెందిన దోమ్మాటి రాజమల్లు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులుగా జమ్మికుంట మండలానికి చెందిన పల్లెల కొమురయ్య గౌడ్, చిగురుమామిడి మండలానికి చెందిన బుర్ర పరశురామ్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం కరీంనగర్‌లోని గణేశ్‌నగర్‌లో గల సంఘం రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కోడూరి పరశురాములు గౌడ్ ప్రకటించారు.

సొంతగూటికి చేరిన నాయకులు

హుజూరాబాద్ టౌన్, ఏప్రిల్ 20: ఇటీవల కాంగ్రెస్‌లోకి వెళ్లిన పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ముక్క రమేశ్, ముక్క శ్రీనివాస్ తదితరులు శనివారం తిరిగి సొంత గూటికి చేరారు. వారికి ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ హుజూరాబాద్ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్‌బాబుతో పాటు కొంతమంది నాయకులు తమను మభ్యపెట్టి ఆ పార్టీలో చేరేలా చేశారన్నారు. ఎమ్మెల్యే చొరవతోనే తిరిగి బీఆర్ఎస్‌లోకి వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌తో పాటు నియోజకవర్గ ఇన్‌చార్జి నారదాసు లక్ష్మణరావు, కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు బండ శ్రీనివాస్, గెల్లు శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

నూతన నియామకం

హుజూరాబాద్ టౌన్, ఏప్రిల్ 20: తెలంగాణ రెడ్డి సంఘం మహిళా జిల్లా అధ్యక్షురాలిగా మండలంలోని కందుగుల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కంకణాల సరోజన నియామకమయ్యారు. ఈ మేరకు శనివారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్‌రెడ్డి ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. కాగా, తన నియామకానికి సహకరించిన రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులందరికీ సరోజన కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటి మార్పిడిపై డీఎల్‌పీవో విచారణ

శంకరపట్నం, ఏప్రిల్ 20: తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో తమ ఇంటిని ఒకరు వారి పేరుపైకి మార్చుకున్నారనే ఫిర్యాదు మేరకు హుజూరాబాద్ డీఎల్‌పీవో పీ శ్రీనివాస్, ఎంపీవో ఖాజా బషీరుద్దీన్‌తో కలిసి విచారణ నిర్వహించారు. ఎస్‌కే ఖలీల్ అహ్మద్ అనే వ్యక్తి మొలంగూర్ గ్రామంలోని తమ ఇంటిని ఫర్హానా బేగం అనే మహిళ తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో మార్పిడి చేయించుకున్నట్లు ఇటీవల కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు శనివారం హుజూరాబాద్ డీఎల్‌పీవో సదరు ఇంటిని పరిశీలించి, మొలంగూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో విచారణ నిర్వహించారు. ఇరు పక్షాల నుంచి వాంగ్మూలాలు సేకరించారు.

వాగేశ్వరిలో ఫ్రెషర్స్ హంగామా..

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

తిమ్మాపూర్, ఏప్రిల్ 20: రామకృష్ణకాలనీ గ్రామంలోని వాగేశ్వరి ఇంజినీరింగ్ కళాశాలలో ఈసీఈ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 'నోవాలో ఫియాస్టా' పేరుతో నిర్వహించిన ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు అంబరాన్నంటాయి. విద్యార్థులు ఆటపాటలతో హోరెత్తించారు. కార్యక్రమంలో కళాశాల జనరల్ సెక్రటరీ డాక్టర్ గంద్ర శ్రీనివాసరెడ్డి, జాయింట్ సెక్రటరీ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు వినోద్, ప్రకాశ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, హెచ్‌వోడీలు వెంకటరెడ్డి, సంధ్యారెడ్డి, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి

గన్నేరువరం, ఏప్రిల్ 20: మానేరు నదిపై గన్నేరువరం నుంచి కరీంనగర్ వరకు బ్రిడ్జి ఏర్పాటు చేయాలని బ్రిడ్జి సాధన జేఏసీ అధ్యక్షుడు సంపతి ఉదయ్ కుమార్, కార్యదర్శి పుల్లెల రాములు శనివారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బ్రిడ్జి లేని కారణంగా సుమారు 80 గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వారు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారని, ఎలక్షన్ కోడ్ ముగియగానే ఈ విషయం సీఎం దృష్టికి తీసుకెళ్లి బ్రిడ్జి నిర్మాణం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు జేఏసీ నాయకులు తెలిపారు.

భవనం పైనుంచి పడి ఏడాదిన్నర బాలుడు మృతి

రాంనగర్ ఏప్రిల్ 20: నగరంలోని విద్యానగర్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న భవనం రెండో అంతస్తు నుంచి పడిన ఏడాదిన్నర బాలుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన రవికాంత్ కుటుంబంతో కలిసి తాపీ పని చేసుకునేందుకు కరీంనగర్ వచ్చి విద్యానగర్ ఉంటున్నాడు. శనివారం నిర్మాణ పనుల్లో భాగంగా భోజన విరామ సమయంలో ఏడాదిన్నర కొడుకు రాఖీ కొరైను రెండో స్లాబ్ కింద పడుకోబెట్టి భోజనం చేసేందుకు కిందికి దిగారు. భోజనం తర్వాత పైకి వెళ్లి చూసేసరికి బాలుడు కనిపించకపోవడంతో చుట్టుపక్కల గాలించగా, భవనం కిందపడి గాయాలతో కనిపించాడు. వెంటనే చికిత్స కోసం నగరంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు, తర్వాత ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించారు. బాలుడి తండ్రి రవికాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ విజయ్ కుమార్ తెలిపారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

గంగాధర, ఏప్రిల్ 20: తాళం వేసి ఉన్న ఇంట్లోకి చొరబడిన దుండగులు బంగారం, నగదు ఎత్తుకెళ్లిన ఘటన శనివారం మండలంలోని మధురానగర్‌లో జరిగింది. ఎస్ఐ కిరణ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మధురానగర్ గ్రామానికి చెందిన వొడ్నాల ప్రశాంత్ శుక్రవారం ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి కొడిమ్యాల మండలంలో కొనాపూర్‌లో ఫంక్షన్‌కు వెళ్లాడు. తిరిగి ఆదివారం ఉదయం ఇంటికి రాగా, తలుపులకు వేసిన తాళం పగులగొట్టి ఉండడంతో దొంగతనం జరిగినట్లు తెలుసుకున్నాడు. పోలీసులకు సమాచారం ఇవ్వగా, ఎస్ఐ కిరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో డాగ్‌స్క్వాడ్, క్లూస్‌టీం సభ్యులు ఘటనా స్థలంలో ఆధారాలు సేకరించారు. 13 తులాల ఏడున్నర గ్రాముల బంగారం, 20 తులాల వెండి, 4 లక్షల 6 వేల నగదు చోరీకి గురైనట్లు ప్రశాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిరణ్‌రెడ్డి తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధికి 'బండి' చేసిందేమిటి?: మంత్రి పొన్నం

మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

గంగాధర, ఏప్రిల్ 20: కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీగా బండి సంజయ్ చేసింది ఏమీలేదని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. మంగపేట గ్రామ పంచాయతీ పరిధిలోని జీవీఆర్ గార్డెన్‌లో శనివారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో నిర్వహించిన చొప్పదండి నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశానికి ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పదేండ్లలో ప్రజలకు బీజేపీ ఏం చేసిందో చెప్పాలన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో చొప్పదండి నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కోడూరి సత్యనారాయణగౌడ్, ఆరెపల్లి మోహన్, నాయకులు వెలిచాల రాజేందర్‌రావు, వొడితెల ప్రణవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, జడ్పీటీసీ పుల్కం అనురాధానర్సయ్య, నాయకులు బండపెల్లి యాదగిరి, వొడ్నాల యగ్నేష్, పురుమల్ల మనోహర్, చొప్పదండి నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాహన తనిఖీల్లో రూ.88.49 లక్షలు పట్టివేత

రాంనగర్, ఏప్రిల్ 20 : పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో భాగంగా కరీంనగర్‌లోని పలుచోట్ల నిర్వహించిన వాహన తనిఖీల్లో సరైన ఆధారాలులేని రూ.88,49,000 పట్టుకుని స్వాధీన పరుచుకున్నామని టౌన్ ఏసీపీ గోపతి నరేందర్ శనివారం తెలిపారు. వన్‌టౌన్ పరిధిలోని రాజీవ్‌చౌక్ వద్ద నిర్వహించిన తనిఖీల్లో అశోక్ నగర్‌కు చెందిన ఉప్పుల రాఘవాచారి, హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన సూరోజు రమేశ్ నుంచి రూ.71 లక్షలు, టూటౌన్ పరిధిలోని ఐబీచౌరస్తా వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో అశోక్ నగర్‌కు చెందిన అంకిత్ తివారి నుంచి రూ. 2.60 లక్షలు, గీతాభవన్‌చౌరస్తా వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో సుభాష్‌నగర్‌కు చెందిన దామెర అరుణ్‌కుమార్ నుంచి రూ. 14.89 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. మొత్తం డబ్బును తదుపరి ప్రక్రియకు సంబంధిత అధికారుల వద్దకు తరలించామని టౌన్ ఏసీపీ తెలిపారు. కార్యక్రమంలో వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ సరిలాల్, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

22న కరీంనగర్ మండల సర్వసభ్య సమావేశం

కరీంనగర్ రూరల్, ఏప్రిల్ 20: కరీంనగర్ రూరల్ మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 22న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సంజీవరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 11 గంటలకు కరీంనగర్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం హాల్‌లో ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ప్రారంభమవుతుందని, సభ్యులు, మండల, డివిజన్ స్థాయి అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

కరీంనగర్‌కు తరలిన నాయకులు

సైదాపూర్, ఏప్రిల్20: కరీంనగర్‌లో బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ నామినేషన్ కార్యక్రమానికి శనివారం మండలం నుంచి నాయకులు తరలివెళ్లారు. ఇందులో ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, వెన్నంపల్లి సింగిల్‌విండో చైర్మన్ బిల్ల వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి చెల్లాల రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు చంద శ్రీనివాస్, బద్దిపడిగ రవీందర్‌రెడ్డి, ముత్యాల వీరారెడ్డి, గుడికందుల రాజు తదితరులు ఉన్నారు.

ఇంజినీరింగ్